(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 68 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 7-12 - 2025 పేజీలు : 6 Digital Edition

## పరకామణి చోరీ

# చిన్న దొంగతనమా?



- సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?: సీఎం చంద్రబాబు ఫైర్
- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు

అమరావతి

తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని మిగతా 2లో



## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల.. ఉత్తర్వుల జారీ

2

- రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న విక్రమ్
- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు వాడకంపై తనిఖీలకు అధికారం

## అందుకే ఇలాంటి పరిస్థితులు

2

ఇండిగో సంక్షోభంపై కేటీఆర్




# సైన్యానికి త్రీడీ బంకర్లు

హైదరాబాద్ ఐఐటీ స్టార్టప్ ఆవిష్కరణ.. రోబోటిక్ హస్తంతో త్రీడీ ప్రింటింగ్

2





## నేషన్ ఫస్ట్ నుంచి నారీ శక్తి వరకూ ప్రగతిపథంలో భారత్..

మోదీ శక్తివంతమైన ప్రసంగం

వివరాలు 2 లో..

## హిల్ట్ పాలసీపై స్టేకు

## తెలంగాణ హైకోర్టు నిరాకరణ..




- ప్రభుత్వానికి ఊరట
- ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం
- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

వివరాలు 2 లో..



## దమ్ముంటే అసెంబ్లీకి రా జగన్...

# తేల్చుకుందాం

2లో..

- మంత్రి అచ్చెన్నాయుడు సవాల్
- అసెంబ్లీకి వచ్చి చర్చించాలని జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు సవాల్
- ప్రజా సమస్యలపై చర్చ వీధుల్లో కాదు సభలోనే జరగాలని వ్యాఖ్యలు
- ప్యాలెస్‌లకు పరిమితమై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- తమ ప్రభుత్వం పారదర్శక చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టీకరణ

# దమ్ముంటే అసెంబ్లీకి రా జగన్... తేల్చుకుందాం:

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని సవాల్ విసిరారు. బయట ఉండి నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది అసెంబ్లీలో అని, వీధుల్లో కాదని హితవు పలికారు.

“జగన్ రెడ్డి కి నా సవాల్! బయటి రోడ్లపైన, కేసుల మాటున జైలు ఆవరణలో, లేక ప్యాలెస్‌లలో కూర్చుని అసంబద్ధమైన ఆరోపణలు చేయడం, నిరాధారమైన గందరగోళపు ప్రచారాలు సృష్టించడం మీ విధ్వంసక సిద్ధాంతం కావచ్చు. కానీ, ప్రజలు ఎన్నుకున్న మాకు చట్టంపై, రాజ్యాంగంపై, ప్రజాస్వామ్య వ్యవస్థపై పూర్తి గౌరవం ఉంది. మాకు ‘గుండాయిజం’ తెలియదు... దోపిడీలు, దొంగతనాల చరిత్ర లేదు... అక్రమ సంపాదన, అడ్డగోలు కేసుల సంస్కృతి మాకు అలవాటు లేదు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో మాకు తెలిసింది కేవలం సుపరిపాలన, అభివృద్ధి, మరియు ప్రజా సమస్యలపై పారదర్శక చర్చ. మీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు గురించి, ప్రజల సమస్యలపై మా ప్రభుత్వంతో నిజాయతీగా చర్చించే చిత్తశుద్ధి ఉంటే... అసెంబ్లీలో అడుగు పెట్టండి! అక్కడే చర్చిద్దాం! అక్కడే తేల్చుకుందాం! ప్రజా సమస్యలకు అసెంబ్లీ వేదిక కావాలి, వీధులు కాదు! జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ప్రతిపక్ష నేత హోదా ప్రజలు ఇవ్వకపోయినా కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. మీ నాయకులను అదుపులో ఉంచలేక, పదేపదే అరాచకానికి పాల్పడాలని వారిని ప్రేరేపిస్తున్నారు. మీ నేతలు చేస్తున్న అసంబద్ధ విమర్శలకు అసెంబ్లీలో జవాబు చెప్పగలరా? గత ఐదేళ్ల నీ అసమర్థ పాలనలో ప్రజాధనాన్ని, సమయాన్ని వృథా చేసిన మీ నేతలు నేడు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న అవినీతి ఆరోపణలు, అసత్య ప్రచారాలకు ప్రజలకు జవాబు చెప్పే ధైర్యం మీకు ఉందా? చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉంది. చర్చకు రండి!” అని అచ్చెన్నాయుడు ట్వీట్ చేశారు.

## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల.. ఉత్తర్వుల జారీ

మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది.ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

## అందుకే ఇలాంటి పరిస్థితులు: ఇండిగో సంక్షోభంపై కేటీఆర్

**పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది చెప్పిందన్న కేటీఆర్**

**విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోలేదని విమర్శ**

**ఇండిగో వెనక్కి తగ్గలేదు కానీ కేంద్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని విమర్శ**

అధికారం కానీ, సంపద కానీ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతమైతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయో ఇండిగో ఉదంతం తెలియజేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం సూచించినప్పటికీ, విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఆయన విమర్శించారు. ఫలితంగానే ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు తలెత్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విషయంలో ఇండిగో వెనక్కి తగ్గకపోయినా, కేంద్రం మాత్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని కేటీఆర్ విమర్శించారు. పైలట్ల విషయంలో ఏడాది క్రితం డీజీసీఏ కొన్ని షరతులు విధించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలోని విమానయాన సంస్థలు టాటా, ఇండిగో చేతుల్లోనే ఉన్నాయని ఆయన అన్నారు.

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?

మొదటిపేజీ తరువాయి

చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?” అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. “భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?” అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.

### నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.“ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం” అని హెచ్చరించారు.

### రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘మెగా పేరెంట్ టీచర్ మీటింగ్’ ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

## సైన్యానికి త్రీడీ బంకర్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత సైన్యం, హైదరాబాద్ ఐఐటీ కలిసి సరిహద్దుల్లో త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో మిలిటరీ బంకర్లను నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. బంకర్ నిర్మించదలచుకున్న సైట్ వద్దకే నేరుగా రోబోటిక్ ప్రింటర్‌ను తీసుకెళ్లారు. అక్కడి భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అప్పటికప్పుడు అక్కడ నిర్మించాల్సిన బంకర్లను డిజైన్ చేస్తారు. వెంటనే త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో బంకర్‌ను సైట్‌లోనే బ్లాక్‌లుగా ప్రింట్ చేస్తారు. అక్కడే క్యూరింగ్ చేసి, బ్లాక్‌లను జతచేసి బంకర్‌ను నిర్మిస్తారు. 14 గంటల్లో బ్లాక్‌ల ప్రింటింగ్ పూర్తవుతుంది. 5 రోజుల్లో వాటిని క్యూరింగ్ చేసి, బంకర్ నిర్మాణం కూడా పూర్తి చేస్తారు. లద్దాఖ్‌లోని లేహ్ ప్రాంతంలో సముద్రమట్టానికి 11 వేల అడుగుల ఎత్తున త్రీడీ బంకర్‌ను కాంక్రీట్ ప్రింటింగ్ చేసి, బ్లాక్‌లను అసెంబుల్ చేశారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో జరిగిన త్రీడీ ప్రింటింగ్ బంకర్ నిర్మాణం. ఐఐటీలో భాగంగా ఉన్న స్టార్టప్ సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, మిలిటరీలో భాగంగా ఉన్న త్రిశక్తి కోర్ కలిసి తొలి త్రీడీ ప్రింటింగ్ బంకర్‌ను నిర్మించాయి.

### స్థానిక మెటీరియల్‌తోనే

త్రీడీ ప్రింటింగ్‌కు ఉద్దేశించిన యంత్రాన్ని వాహనం మీద అమర్చారు. దాంతో దాన్ని నేరుగా నిర్మాణ స్థలానికే తీసుకెళ్లి అక్కడే బ్లాక్‌లుగా త్రీడీ ప్రింటింగ్ చేయవచ్చు. ప్రతీ బ్లాక్‌ను కంప్యూటర్‌లో నిర్దేశించిన డిజైన్ ప్రకారం యంత్రంలోని రోబోటిక్ హస్తం పొరలు పొరలుగా కాంక్రీట్ మెటీరియల్‌తో పోస్తుంది. బ్లాక్‌లు జత చేస్తే గోడలు, పైకప్పు పూర్తవుతుంది. కొండల్లో కూడా నిర్విఘ్నంగా చేయగలగడం ఈ పోర్టబుల్ యంత్రం గొప్పదనం. అత్యంత ఎత్తులో, ఆక్సిజన్ తక్కువగా, జీరో కన్నా తక్కువ డిగ్రీల వాతావరణంలోనూ నిర్విఘ్నంగా ఈ యంత్రంతో పని చేయించవచ్చు. గతంలో బంకర్ల నిర్మాణానికి వారాలు పట్టేది. అవి, అంత సౌకర్యంగా కూడా ఉండేవి కాదు. ప్రీకాస్ట్ బ్లాక్‌లను కిందనుంచి కొండ మీదకు తీసుకెళ్లడం సవాలుతో కూడుకున్న వ్యవహారం. త్రీడీ ప్రింటింగ్ అవడం వల్ల బంకర్ మొత్తం ఒకే మందంతో ధృఢంగా ఉంటోంది. స్థానికంగా దొరికే సిమెంట్ కంకరనే వాడతారు. దాంతో ఖర్చు బాగా తగ్గిపోతోంది. త్రీడీ బంకర్ల ధృఢత్వాన్ని ఇప్పటికే పేలుడు పదార్థాల ద్వారా పరీక్షించారు. తక్కువ కాలంలో ఎక్కువ బంకర్లను నిర్మించే అవకాశం ఉండటం వల్ల భారత సైనికులకు మునపటి కన్నా మెరుగైన రక్షణ లభిస్తుంది. ఈ టెక్నాలజీతో విపత్తుల సమయంలో బాధితులకు వేగంగా ఇళ్లు నిర్మించి ఇవ్వడం వీలు కుదురుతుంది.

## నేషన్ ఫస్ట్ నుంచి నారీ శక్తి వరకూ ప్రగతిపథంలో భారత్..

**న్యూఢిల్లీ:** భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే మెరుగైన స్థితిలో ఉందని, ప్రపంచంలోని సవాళ్ల మధ్య భారతదేశం వేరే లీగ్‌లో కనిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (%చీఃతీవఅనతీః వీశీఱఱ%) అన్నారు. శనివారంనాడిక్కడ జరిగిన 23వ హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్-2025 (%ఝూూ%-2025)లో ప్రధాని శక్తివంతమైన కీలకోపన్యాసం చేశారు. భారతదేశ వృద్ధి రేటు నుంచి మహిళా సాధికారత వరకూ పలు అంశాలను ప్రధాని తన ప్రసంగంలో ప్రస్తావించారు.

భారతదేశం సాధిస్తున్న వృద్ధిని ప్రధాని హైలైట్ చేస్తూ, ‘నేషన్ ఫస్ట్ పాలసీ’కి అనుగుణంగానే ఇవాళ్టి సంస్కరణలన్నీ ముందుకు సాగుతున్నాయని చెప్పారు. అనిశ్చితి ప్రపంచంలో సంస్కరణల ఆధారిత ఆర్థిక ఎజెండా కారణంగా పురోగతికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా భారత్ నిలుస్తోందన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా మందగమనం నెలకొన్న తరుణంలో భారత్ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి రేటు నమోదయ్యిందని గుర్తు చేశారు. ఇది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ చోదక శక్తిని నిరూపిస్తోందన్నారు. ఇది కేవలం నంబర్ మాత్రమే కాదని, మన బలమైన స్థూల ఆర్థిక వ్యవస్థకు సూచిక అని తెలిపారు. గరిష్ఠ వృద్ధి, కనిష్ఠ ద్రవ్యోల్బణానికి ఇండియా మోడల్‌గా నిలుస్తోందని చెప్పారు.భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర ప్రశంసనీయమని మోదీ అన్నారు. ప్రతి రంగంలోనూ మన ఆడకూతుళ్లు తమదైన ముద్రవేసుకుంటున్నారని, ఆటంకాలు తొలగించుకుంటూ ముందుకు వెళ్తున్నారని, గగనతలంలోనూ తమ శక్తిసామర్థ్యాలను చాటుకుంటున్నారని ప్రశంసించారు.మూడు రోజుల సమ్మిట్‌లో భాగంగా ప్రధాని ముగింపు ఉపన్యాసం చేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటులు హుగ్ గ్రాంట్, అమీర్ ఖాన్ తదితర ప్రముఖులు చివరిరోజు సమ్మిట్‌లో పాల్గొన్నారు.

## హిల్ట్ పాలసీపై స్టేకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ..

**హైదరాబాద్** నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను “గ్రీన్ సిటీ”గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

## విజయానికి ప్రోత్సహిస్తూ శాలువాతో సత్కరించిన గ్రామస్తులు



జడ్చర్ల ప్రజావేదిక ప్రతినిధి డిసెంబర్ 6

తల్లిదండ్రులు ప్రోత్సాహం అందిస్తే యువత ఏదైనా సాధించగలరని, దానికి తానే ఉదాహరణ అని ఆర్మీ పోస్టింగ్ జీ.డీ కి ఎంపికైన బండరి మధు అన్నారు. జడ్చర్ల మండలం నెక్కొండ గ్రామానికి చెందిన బండరి మధు ను శనివారం ఘనంగా గ్రామస్థులు శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ.తల్లిదండ్రులు నిరుత్సాహపరచకుండా, ఆత్మవిశ్వాసం కల్పిస్తే ఎన్నో విజయాలను సాధించవచ్చని పేర్కొన్నారు.నెక్కొండ గ్రామం గర్వకారణంగా నిలిచింది. తండ్రి బండరి మల్లయ్య తల్లి బండరి ఎల్లమ్మ గార్ల రెండో కుమారుడు నెక్కొండ గ్రామానికి చెందిన ప్రతిష‍ాత్మకంగా కావడం విశేషం. చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాన్ని కలగనుకున్న మధు కష్టపడి చదువుతూ పట్టుదలతో ముందుకు సాగారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ క్రమశిక్షణతో చదివిన ఫలితమే ఈ గొప్ప విజయం. మధు విజయంతో నెక్కొండ గ్రామం, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. "తన కృషితో, కట్టుదిట్టమైన శ్రమతో సాధించిన ఈ విజయాన్ని చూసి యువత ప్రేరణ పొందాలి" అని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ వర్గం, బంధువులు, స్నేహితులు అందరూ మధు కు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## ఘనంగాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి

తిరుమలాయపాలెం డిసెంబర్ 6
(ప్రజా వేదిక) ప్రతినిధి కూరపాటి ఉపేందర్



ఖమ్మం జిల్లా. తిరుమలయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుడికి ఘన నివాళి
ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు వారు పోలేపొంగు శ్రీకాంత్పోలేపొంగు నాగరాజు
మట్టే బాలరాజుఇట్టి కార్యక్రమానికి బాధ్యత వహించిన పోలేపంగు శ్రీకాంత్ గారికి ధన్యవాదాలు సూర్యుడి నుంచి ఒక రోజు విడుదలయ్యే కాంతి ఈ విశ్వానికి లక్ష ఏళ్లపాటు వెలుగునిస్తుందట.బాబాసాహెబ్ సూర్యుడైతే.. ఆయనిచ్చిన కాంతి విజ్ఞానం. ఈ భూమిపై జీవం ఉన్నంత కాలం ఆ కాంతి వెలుగునిస్తూనే ఉంటుంది.

## రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమంలో ,,,,,,



ఎమ్మిగనూరు ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి,,,
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు మండలంలో సిరాల దొడ్డి లో ప్రజల హృదయాలను తాకిన కోటి సంతకాల యాత్ర
రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కేవలం ఉద్యమం
ప్రజల మనసులో నిండిపోయిన ఆశలు, అంచనాలు, అభిలాషల ప్రతిరూపం.

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి
రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి
సిరాల దొడ్డి గ్రామానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది
వారి రాకను ఎదురు చూసిన గ్రామస్తుల కళ్లల్లోసంతోషపు వెలుగులుగౌరవ భావనఅప్యాయత నిండిన చిరునవ్వులుకలసి అమృతమయమైన ఆత్మీయతను గ్రామంలోచిన్న పిల్లల పెద్దలు స్నేహపూర్వకంగా పలికిన తీరుమనసు ని హత్తుకునేలా నిలిచిందిపూల హారాలు, గుమ్మం దగ్గర నిల్చుని చేతులు ఊపిన మహిళలువృద్ధులు రాజీవ్ రెడ్డిని పలకరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ యువ నాయకులు గ్రామ యూత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ ని నిర్వహించిన డిఎస్పీ వెంకటేశ్వర్లు

జడ్చర్ల ప్రజావేదిక ప్రతినిధి డిసెంబర్ 6



ప్రస్తుతం, తెలంగాణ లోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి మరియు ప్రజలలో భద్రతా భావాన్ని కలిగించడానికి శనివారం జడ్చర్ల మండలంలోని నసురుల్లాబాద్, గంగాపూర్ గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు.ఎన్నికల భద్రత స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మరియు సీఐ కమలాకర్ వెల్లడించారు.ఇటీవల తెలంగాణ లోని గ్రామీణ ప్రాంతాలలో పోలీసులు సాయుధ బలగాలతో కలిసి ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ ర్యాలీని నిర్వహించారు.దీని ముఖ్య ఉద్దేశం ప్రజలలో ధైర్యం నింపడం, శాంతిభద్రతలకు తాము కట్టుబడి ఉన్నామని భరోసా కల్పించడం, మరియు ఓటర్లు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకునేలా ప్రోత్సహించడం ఈ ఫ్లాగ్ మార్చ్ ముఖ్య లక్ష్యాలు అని తెలిపారు. అందుకు ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఆదరించండి- చనుపల్లిని అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నల్ల భూపాల్ రెడ్డి మానిఫెస్టో విడుదల

అనంతగిరి డిసెంబర్ 06 ప్రజా వేదిక ప్రతినిధి



మండల పరిధిలోని చనుపల్లి గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ మానిఫెస్టోను శుక్రవారం ఘనంగా విడుదల చేశారు. గ్రామ ప్రజల నిజమైన అవసరాలు, సమస్యలను పరిగణలోకి తీసుకొని రూపొందించిన ఈ మానిఫెస్టోలో పలువురు వర్గాలకు ఉపశమనం కలిగించే హామీలు చోటు చేసుకున్నాయి.

మానిఫెస్టోలో ముఖ్యంగా ః

గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఉచిత మంచినీటి మినరల్ వాటర్ ప్లాంట్...ఆడబిడ్డల పెళ్లి కోసం 25,000 ఆర్థిక సహాయం.వృద్ధులు, వికలాంగులకు పెన్షన్‌పై అదనంగా 2,000 (గెలిచిన మొదటి నెల నుంచే అందజేయనున్నట్లు ప్రకటించారు)పేద కుటుంబాల గృహ నిర్మాణానికి 50 సిమెంట్ కట్టలు.విద్యార్థులకు యూనిఫార్ములు, పుస్తకాలు, 10,000 ఆర్థిక సాయం.గుండెపోటు కారణంగా అకస్మిక మరణాలను తగ్గించేందుకు అత్యవసర ఇంజెక్షన్ అందుబాటులో ఉంచేందుకు ?40,000 నిధుల కేటాయింపు.యువత ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో ముందుకు సాగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు.గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 15,000 ఆర్థిక సాయం.మృతదేహ రవాణా కోసం ఫ్రీజర్ బాక్స్ సౌకర్యం ఉచితంగా అందుబాటులోకి.గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యమని, ప్రజల సహకారం ఉంటే చనుపల్లిని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు తాను కట్టుబడి ఉన్నానని భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు.మానిఫెస్టో విడుదల కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మండలం లో మూడు పంచాయతీలు ఏకగ్రీవం. విజయవంతంగా ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ.

నేలకొండపల్లి డిసెంబర్ 6 ప్రజా వేదిక న్యూస్



మండలం లోని 32 గ్రామపంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఆచార్లగూడెం సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ, కట్టుకాచారాం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీ.సైదులు, ఆజయ్ తండా సర్పంచ్ గా తేజావత్ శివాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కాంగ్రెస్ కు పలు చోట్ల వేసిన రెబల్స్ నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో రెండు వార్డులకు సమయం మించి పోవటంతో ఉపసంహారణ చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోరట్లగూడెం చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్.జరగనున్నది. ప్రశాంతంగా ఉపసంహారణ కార్యక్రమం ముగియటంతో అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఏకగ్రీవమైన పంచాయతీలలో తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారతీయుల రాజ్యాంగ మహాత్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందరరేగా ఆయనకు ఘన నివాళి అర్పించిన విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు

ప్రొద్దుటూరు డిసెంబర్ 6



ప్రొద్దుటూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ సలహా కేంద్రం నందు విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి వర్ధంతి పురస్కరించుకొని ఆయన భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకొని భారత దేశ ప్రజల కోసము అహర్నిశలు కృషి చేసి భారత రాజ్యాంగాన్ని దేశ అభివృద్ధి కోసం రాసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన చేసిన సేవలను ఎన్నటికీ దేశం మరిచిపోదని ఈ సందరరేగా ఆయన సేవలను కొనియాడటం జరిగింది అలాగే దళితుల అభ్యున్నతి కోసం దళితుల రాజకీయ ఎదుగుదల కోసం అనేక చట్టాలను ఆర్టికల్స్ను భారత రాజ్యాంగ మందు రూపొందించి విచ్చిన్న జాతుల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయడం జరిగిందని ఈ సందరరేగా కొనియాడుతూ ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ తాటి శీను యాదవ్, ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, పి ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న, ది పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి భాస్కర్,బాలయ్య యాదవ్, ఎంఆర్పిఎస్ నాయకులు పర్లపాడు చిన్నయ్య మాదిగ, చపాటి మనోహర్ మాదిగ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, మాల మహానాడు నాయకుడు సామెల్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రెబల్స్ మచ్చిక కు యత్నాలు.



మోటాపురం లో కూటమి నాయకుల చర్చలు

నేలకొండపల్లి డిసెంబర్ 5 ప్రజా వేదిక న్యూస్

పంచాయతీ ఎన్నికలలో రెబల్స్ అభ్యర్థులకు బుజ్జగింపులు ప్రారంభమయ్యాయి. ఇదే అదునుగా భావించి కూటమి నాయకులు అధికార పార్టీ నాయకుల అభ్యర్థులతో చర్యలు ప్రారంభించారు.నేలకొండపల్లి మండలం లోని మోటాపురంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి రావెళ్ల కృషా?రావు ను శుక్రవారం సీపీఎం, సీపీఐ, బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్ కూటమి నాయకులు కలిశారు. తన నామినేషన్ ను ఉపసంహరించుకుని కూటమి కి మద్దతు ఇవ్వాలని కూటమి నాయకులు చర్చలు నిర్వహించారు. రెబల్ అభ్యర్థి తో పాటు తన అనుచరులతో కలిసి చర్చలో పాల్గొన్నారు. చర్చలో రావెళ్ల కృషా?రావు తో పాటు కాంగ్రెస్ నాయకులు బెల్లం వాసు, కూటమి నాయకులు ఇంటూరి ఆశోక్, గుగులోత్ వీరు. నున్నా రవికుమార్, చావా కిరణ్,చావా ప్రవీణ్, ఏలూరి శ్రీనివాసరావు, చావా కోటేశ్వరరావు, ప్రవీణ్, భాగం మురళీ, చావా రమేష్, శ్రీరాములు, శ్యామిలేటి బాబు, దూదిపాల బాబు, నవీన్, హరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కి వ్యతిరేకంగా రెబెల్ గా నిలుచుంటే వేటు తప్పదు

డాక్టర్ కోటూరి మానవతారాయ్

సత్తుపల్లి డిసెంబర్ 6. ప్రజా వేదిక న్యూస్.



సత్తుపల్లి నియోజకవర్గంలో నా అనుచరులెవరు కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్/ వార్డు మెంబర్ అభ్యర్థులకు వ్యతిరేకంగా రెబెల్ అభ్యర్థులుగా ఎవరైనా నామినేషన్లు వేస్తే వెంటనే ఆ నామినేషన్లు ఉపసంహరించుకోవాలి. స్థానిక ఎమ్మెల్యే రాగమయి కి సహకరించాలి.లేని ఎడల వారిని పార్టీ నియమావళి ప్రకారం సస్పెండ్ చేయడం జరుగుతుంది.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందరరేగా పూలమాలలు వేసి ఘన నివాళులు ఎమ్మెల్యే.



సత్తుపల్లి ప్రతినిధి ప్రజా వేదిక న్యూస్. డిసెంబర్ 6.

సత్తుపల్లి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వర్ధంతి సందరరేగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం నిర్వహించదగి న. ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని రాజ్యాంగ శిల్ప ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రివేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త ఇతను అంటరానితనం కుల నిర్మలన కోసం ఎంతో కృషి చేశారు స్వతంత్రం భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి భారతరత్న ఎవరి కులవృత్తిని వారు అనుసరించటం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించాడు అంటరాని వారిగా భావిస్తున్న కులాల వారి తమ ఆత్మ గౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాబు కోసం తాము చేసి వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర?ముల వారందరూ గౌరవించాలి నీ అన్నారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు



యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రాకింగ్ ఇండియా!

భారత్‌లో ప్రతి స్మార్ట్‌ఫోన్‌లో లొకేషన్‌ను ఎప్పుడూ ఆన్‌లో ఉంచే ఆలోచనను కేంద్రంలోని మోడీ సర్కారు చేస్తున్న దని ప్రముఖ అంతర్జాతీయ వార్త సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు ఎక్కడా అమలు కాని ఈ ప్రతిపాదన భారత్‌లో తీవ్రమైన గోప్యతా వివాదానికి దారి తీయొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్రం ఆలోచనపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఫోన్‌లలో ఏ-జీపీఎస్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంచాలని సూచించే ఈ ప్రతిపాదన.. యూజర్ల కదలికలను ప్రతీ క్షణం ట్రాక్ చేసే అవకాశం ఉంటుంది. దీంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా డేటా లీకులు పెరుగుతోన్న సమయంలో ఫోన్ లొకేషన్‌ను ఎప్పుడూ ఆన్ చేయాలన్న మోడీ సర్కారు ఆలోచన ప్రజల్లో భయాందోళనలను రేకెత్తిస్తోంది. అయితే ఈ ప్రతిపాదనపై కేంద్రం నుంచి తుది నిర్ణయం వెలువడలేదు.

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని పౌరుల గోప్యతకు భంగం వాటిల్లే చర్యలు తీసుకుంటున్నది. గత దశాబ్ద కాలంగా పలు సందర్భాల్లో ఈ విషయం వెల్లడైంది. తాజాగా మొబైల్ ఫోన్‌ల ద్వారా యూజర్లపై నిఘా పెట్టే చర్యలకు కేంద్రం దిగుతున్నదన్న కథనాలు బయటకు వచ్చాయి. భారత్‌లో తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్లలో లొకేషన్ ఫీచర్ ఎప్పటికీ(24 గంటలూ) ఆఫ్ చేయకుండా ఉంచే కొత్త నిబంధనలపై మోడీ సర్కారు ఆలోచిస్తున్నట్టు అంతర్జాతీయ వార్తా సంస్థ ఆధారాలతో తెలిపింది. అంటే యూజర్ తన ఫోన్‌లో లొకేషన్‌ను ఆఫ్ చేసినా.. ఫోన్ మాత్రం ఎప్పటికప్పుడూ ట్రాకింగ్ చేస్తుందన్నమాట. ఇప్పుడీ విషయం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నది.

సంచార్‌సాథీ వివాదం చల్లారగానే%౧

%యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి పెద్ద టెక్ కంపెనీలు ఆ ఆలోచనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ విషయంపై చర్చించేందుకు కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ ఒక సమావేశాన్ని పెట్టాలని భావించినా.. ఆ తర్వాత అది వాయిదా పడింది. తాజా ప్రతిపాదనను ఒకవేళ అమలు చేసినట్టయితే ప్రపంచంలో నే ఇలాంటి నిర్ణయం తీసుకున్న మొదటి దేశంగా భారత్ అవుతుందని నివేదికలు చెప్తున్నాయి. ఇటీవల సంచార్‌సాథీ యాప్‌పై దేశంలో తీవ్ర దుమారం చెలరేగిన విషయం విదితమే. స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ యాప్ 'సంచార్‌సాథీ'ని కేంద్రం తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే గోప్యత సమస్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో కేంద్రం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఈ వివాదం ముగిసిన వెంటనే మోడీ ప్రభుత్వం మరొక వివాదాస్పద ప్రతిపాదనతో ముందు కొస్తున్నదన్న కథనం బయటకు రావటం అందరినీ ఆందోళనకు గురి చేస్తున్నది.




స్పందించని ప్రభుత్వం

కాగా తాజా ప్రతిపాదనను ఐటీ, హౌం మంత్రిత్వ శాఖలు ఇంకా అధ్యయనం చేస్తున్నాయని రాయిటర్స్ వివరించింది. అయితే ఈ వ్యవహారంపై ప్రభుత్వం, కంపె నీలు, లాబీ గ్రూపులు%౧% ఎవరూ ఇప్పటి వరకు స్పందించ లేదని పేర్కొన్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమాచార రక్షణలో భారత ప్రభుత్వ రికార్డు అంత గొప్పగా లేదని రాయిటర్స్ వివరించింది. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం సేకరించిన డేటా అనేక సార్లు లీక్ అయిన ఘటనలూ ఉన్నాయని విశ్లేషకులు గుర్తు చేస్తు న్నారు. వీటిన్నిటి దృష్ట్యా మొబైల్ ఫోన్‌లలో లొకేషన్ ఆన్ ఫీచర్ ప్రతిపాదన మరింత ఆందోళనను పెంచిందని రాయిటర్స్ నివేదిక వివరించింది.

సీఓఏఐ ప్రతిపాదన.. ఐసీఈఏ అభ్యంతరం

జియో, ఎయిర్టెల్ వంటి కంపెనీలకు ప్రాతినిథ్యం వహించే సంఘం సెల్యూలర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) చేసిన ప్రతిపాదనతో తాజా ఆలోచనకు బీజం పడిందని రాయిటర్స్ వివరించింది. ఇందుకు ఐటీ మంత్రిత్వ శాఖలోని ఒక అంతర్గత ఈ-మెయిల్‌ను ఉటంకించింది. అయితే మోడీ సర్కారు చేసిన ఆలోచనను యాపిల్, గూగుల్ వంటి కంపెనీల సంఘం ఇండియా సెల్యూలర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) స్పష్టంగా తిరస్కరించింది. తాము అలా చేయబోమని తేల్చి చెప్పినట్టు తెలిసింది. "ఏ-జీపీఎస్ సేవలు నిఘా కోసం రూపొందించినవి కావు. ఇలాంటి ఆదేశం ఇవ్వడం రెగ్యులేటరీ ఓవర్‌రీచ్ అవుతుంది" అని లేఖలో పేర్కొన్నది. ఈ ఫీచర్ వల్ల సైనిక అధికారులు, న్యాయమూర్తులు, కార్పొరేట్ ఉన్నతాధికారులు, జర్నలిస్టులు వంటి సున్నితమైన సమాచారాన్ని కలిగి ఉన్న వ్యక్తుల భద్రత, గోప్యతకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించింది.

ఏమిటీ ఏ-జీపీఎస్?

ఏ-జీపీఎస్ అంటే సాధారణ జీపీఎస్ సిగల్స్‌కు అదనంగా సెల్‌టవర్లు, మొబైల్ నెట్‌వర్క్ డేటా, ఇంటర్నెట్ ద్వారా ఫోన్ లొకేషన్‌ను మరింత వేగంగా గుర్తించే వ్యవస్థ. సాధారణ జీపీఎస్ కంటే ఎక్కువ

కచ్చితత్వాన్ని కలిగి ఉంటుంది. యూజర్ లొకేషన్‌ను కొద్ది సెకన్లలోనే ట్రాక్ చేస్తుంది. సాధారణంగా కొన్ని ప్రత్యేక యాప్‌లు ఓపెన్ ఉన్నప్పుడు, లేదా ఎమర్జెన్సీ కాల్ చేసినప్పుడు మాత్రమే ఇది పని చేస్తుంది. అంటే కేవలం యూజర్ అనుమతితోనే ఇది సాధ్యం. కానీ దీనిని ఎల్లప్పుడూ ఆన్ చేయాలనంటే ఫోన్‌ను పూర్తిగా నిఘా పరికరంగా మార్చినట్టే అవుతుందని టెక్ నిపుణులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఇది చాలా భయంకరమైనదని హెచ్చరిస్తున్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తో మాట్లాడిన ఎమ్మెల్యే.



సత్తుపల్లి ప్రతినిధి ప్రజా వేదిక న్యూస్. డిసెంబర్ 6.

సత్తుపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులను గెలిపించాలని కోరిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశం.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందరరేగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పానెం జోషి.



సత్తుపల్లి ప్రతినిధి ప్రజా వేదిక న్యూస్. డిసెంబర్ 6.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందరరేగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజవర్గం ఇంచార్జ్ జోషి. డాక్టర్ అనంత్. ఆప్తమాలిక్ మద్దెల సురేష్ పానెం నాగేశ్వరరావు పాగా సురేష్ వేము సీతయ్య అభిషేక్ మద్దెల జోజి బాలక ృష? గాదం బాబు కోటేశ్వరరావు రాజేష్ కుమార్ తదితరులు పెనుబల్లి సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ఎన్నికలకు పోలీసులను సిద్ధం చేయడానికి అల్లర్ల నిరోధక కసరత్తు: ఏసీపీ కల్లూరు



తల్లాడ డిసెంబర్ 06
ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు అల్లర్ల నిరోధక కసరత్తు రిఫ్రెషర్ కోర్సును వైరా డివిజన్ పోలీసులు నిర్వహించారని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సాయుధ రిజర్వ్, సివిల్ మరియు స్పెషల్ పార్టీ పోలీసులకు సిబ్బందిని సన్నద్ధం చేయడానికి వివిధ కీలకమైన అంశాలైన లాఠీ డ్రిల్స్, మాబ్ కంట్రోల్, స్టోన్ గార్డ్స్, హెల్మెట్లు, టియర్ గ్యాస్ ఆయుధాలు వంటి పరికరాల నిర్వహణపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారని అన్నారు. క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి పోలింగ్ సమయంలో పోలీసు సిబ్బంది నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చెప్పారు. ఊహించని పరిస్థితులను ఎదుర్కోవడంలో దృష్టి సారించే నిర్మాణాత్మక శిక్షణ/ మాక్ డ్రిల్ గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## మన దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మాలమల్లయోధుల టీం సభ్యులు..





సత్తుపల్లి ప్రతినిధి.
ప్రజా వేదిక న్యూస్. డిసెంబర్ 6.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మాలమల్లయోధుల అధ్యక్షులు పిల్లి కవితా మల్లిక్‌లు హాజరై ఘన నివాళులర్పించారు.

## పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల కార్యదర్శిగా సరస్వతి అధినేత బానోత్ శ్రీనివాస్

తిరుమలాయపాలెం డిసెంబర్ 6 ( ప్రజా వేదిక) ప్రతినిధి కూరపాటి ఉపేందర్



పాలేరు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యజమానులు అందరూ ఒక తాటిపైకి వచ్చి యూనియన్ గా ఏర్పడి నారు.

ఈ సందరరేగా తిరుమలాయపాలెం మండలానికి కేటాయించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంలో యూనియన్ లో స్థానం కల్పిస్తూ తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం శ్రీ సరస్వతి విద్యాలయం అధినేత, స్కూల్ కరస్పాండెంట్ భానోత్ శ్రీనివాసును ప్రైవేటు పాఠశాలల యూనియన్ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రికగ్నేషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ ని ది మెరిట్ స్కూల్ ఖమ్మం నందు ఏకాగ్రేవంగా ఎన్నుకోవడం జరిగింది పాలేరు డివిజన్ అధ్యక్షులుగా పి శివక



ృష? లిటిల్ ఇండియన్ స్కూల్ ముదిగొండ, కార్యదర్శిగా బి శ్రీనివాస్ ఎస్ ఎస్ విద్యాలయం దమ్మాయిగూడెం, కోశాధికారిగా కె సీతారాములు ప్రగతి స్కూల్ కూసుమంచి, అందరూ కలిసి పాలేరు డివిజన్ ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు జి కాంతారావు కోశాధికారి వై నసరయ్య హాజరై నూతన కమిటీని అభినందనలు తెలిపారు.

## ఎర్రగడ్డ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నల్లమల్ల కీర్తి చౌదరి ఏకగ్రీవం

తిరుమలాయపాలెం, డిసెంబర్ 6
(ప్రజావేదిక) ప్రతినిధి కూరపాటి ఉపేందర్

**పార్టీలకతీత నిర?యం కాంగ్రెస్ అభ్యర్థికే సంపూర? మద్దతు.**

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. రెండో విడతలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో నామినేషన్లు పరిశీలించగా కాంగ్రెస్ అభ్యర్థి నల్లమల్ల కీర్తి చౌదరి ఒక్కరే బరిలో నిలవడంతో పోటీ లేకుండానే ఎన్నిక పూర్తయింది. జనరల్ మహిళ కు రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలను పక్కనబెట్టి గ్రామాభివ ృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని ఒకే నిర?యానికి రావడం విశేషంగా మారింది. ఈ ఏకగ్రీవానికి కాంగ్రెస్ బిఆర్ఎస్,సీపీఐ , సిపిఐ ఎంఎల్పార్టీలు ప్రముఖ పాత్ర పోషించినట్లు గ్రామస్థులు



చెబుతున్నారు. గ్రామంలోని అన్ని వర్గాల నాయకులను ఒకే చర్చా వేదికపైకి తీసుకొచ్చిఅన్ని అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసి ఏకాభిప్రాయాన్ని నెలకొల్పారు. దీంతో పంచాయతీలో శాంతియుత వాతావరణం నెలకొనడమే కాక, పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఏర్పడే మార్గం సుగమమైంది.

ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమల్ల కీర్తి చౌదరి గ్రామ పెద్దలు అభినందించారు. ఎర్రగడ్డ అభివ ృద్ధి దిశగా ఇది శుభ సూచికమని గ్రామస్థులు, కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వెల్లివిరిసింది..సర్పంచ్‌తో కలిసి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్న వార్డు సభ్యులు కూడా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచారు.మొదటి వార్డు సభ్యుడు %--% గడ్డి కొప్పుల సుధాకర్, రెండవ వార్డు సభ్యుడు %--% పొట్ల సతీష్, మూడవ వార్డు సభ్యుడు %--% పాలకుర్తి వీరస్వామి, నాల్గవ వార్డు సభ్యురాలు %--% గోవింద నాగమణి, ఐదవ వార్డు సభ్యురాలు %--% చీమ వీరమ్మ, ఆరవ వార్డు సభ్యురాలు %--% వంగూరి కవిత, ఏడవ వార్డు సభ్యుడు %--% దేవరకొండ నాగేశ్వరరావు, ఎనిమిదవ వార్డు సభ్యురాలు %--% గుంటేటి సుప్రియ

గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నుకోబడిన నల్లమల్ల కీర్తి చౌదరి నాయకత్వంలో ఎర్రగడ్డ గ్రామం మరింత అభివ ృద్ధి దిశగా పయనిస్తుందని గ్రామస్థులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు

## దేశ ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్..

బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్..

ఖమ్మం డిసెంబర్ 6 ప్రజా వేదిక న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా ఖమ్మం అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు పలు సంఘాల నేతలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు ఈ సందరరేగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ కుల మత ఆర్థిక అసమానతలతో నిండి ఉన్న భారతీయ సమాజంలో అన్యాయం అణచివేత దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమించి దేశ ప్రజలకు సమానత్వపు హక్కులు సాధించి తన జీవితాన్ని దేశం కోసం త్యాగం చేసిన సాంఘిక విప్లవ మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చీకటిలో మగ్గి మగ్గిపోతున్న కోట్లాది మంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన త్యాగశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బహుజన కులాల సమన్వయకర్త కత్తి నెహ్రూ గౌడ్ మాల మహానాడు సీనియర్ నేత గుంతేటి వీరభద్రం మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు




పెళ్లూరి విజయ్ కుమార్ దళిత నాయకులు గౌరవరపు డేవిడ్ రాజ్ బుద్దిస్ట్ సంఘం బసవయ్య టీఎన్జీవో నాయకులు ఎర్ర రమేష్ మహిళా నాయకురాలు ఇటికాల లత పాగి వెంకన్న పమ్మి రవిబాబు ఎర్ర గంగాధర్ దారా ఆనంద్ కుమార్ మాల మహానాడు నేతలు దాసరి శ్రీనివాస్ గుమ్మడి కనకరాజు